COMMUNIST PARTY OF INDIA (MARXIST)
ANDHRA PRADESH COMMITTEE
H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ప్రసారార్థం : విజయవాడ,

తేది : 12 మే, 2022.

అసని తుఫాను బాధితుల్ని ఆదుకోవాలి.

అసని తుఫాను వల్ల చనిపోయిన వారి కుటుంబాలకు, దెబ్బతిన్న పండ్లతోటలు, వరి, మొక్కజొన్న పంటలకు తక్షణమే నష్టపరిహారం చెల్లించి, బాధితుల్ని ఆదుకోవాలని సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటి డిమాండ్ చేస్తున్నది.

అసని తుఫాను వల్ల చేతికొచ్చిన అరటి, మామిడి, బొప్పాయి పంటలు వర్షం, ఈదురుగాలుల వల్ల రాష్ట్ర వ్యాప్తంగా నేలకూలి దెబ్బతిన్నాయి. ఈ కారణంగా ప్రతి రైతుకు ఎకరాకు 50 వేలు నుండి లక్ష రూపాయల వరకు పెట్టుబడి నష్టపోవడమే కాకుండా చేతికొచ్చిన పంట నేల కూలిపోయింది. దీని వల్ల రైతులు అప్పుల పాలై మనోధైర్యం కోల్పోతున్నారు. అదే విధంగా ఈదురుగాలుల వల్ల పేదల ఇళ్ళు, గుడిసెలు, రేకుల షెడ్లు కూలిపోయాయి. తుఫాను వల్లను, పిడుగుపాటుకు గురై పేద రైతు, వ్యవసాయ కార్మికుడు చనిపోయారు. అసలే సంక్షోభంలో ఉన్న వ్యవసాయ రంగం దీనితో మరింత కుదేలవుతుంది. పేదరైతులు, కౌలురైతులు కోలుకోలేని దెబ్బ తిన్నారు.

తుఫాను గురించి వాతావరణ శాఖ ముందే హెచ్చరించినా ప్రభుత్వం, వ్యవసాయ శాఖ సకాలంలో స్పందించి రైతాంగాన్ని అప్రమత్తం చేయకపోవడం వల్ల భారీగా నష్టపోవలసి వచ్చింది. రబీ పంట చేతికొచ్చి ప్రభుత్వం సకాలంలో కొనుగోలు చేయకపోవడం వల్ల ధాన్యం కల్లాల్లోనే తడిచిపోయింది. రైతులకు కనీసం కప్పడానికి ప్లాస్టిక్ కవర్లు కూడా లేకపోవడం వల్ల ధాన్యమంతా తడిచిపోయింది. కొన్ని చోట్ల మొలకలు వస్తున్నాయి. సముద్ర తీర ప్రాంతాల్లో ఇళ్ళు కోల్పోయిన పేదలకు పునరావాస కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించి ఆదుకోవలసిన ప్రభుత్వం వెయ్యి రూపాయలు సహాయం ఇచ్చి చేతులు దులుపుకుంటోంది. తుఫాను కారణంగా నష్టపోయిన రైతాంగాన్ని చనిపోయిన కుటుంబాలను, కూలిపోయిన ఇళ్ళను తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి. అంతే కాకుండా ఈ భారీ నష్టాన్ని పూడ్చడానికి కేంద్ర ప్రభుత్వం సహాయం అందించాలి. కేంద్ర బృందాన్ని పంపాలి. తక్షణం ఉపశమనానికై ఈ క్రింది చర్యలు తీసుకోవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తున్నాము.

(1) ప్రభుత్వం అసని తుఫాను నష్టాన్ని తక్షణం ఎన్యూమరేట్ చేసి రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కూలీలు, వృత్తిదారులను ఆదుకోవాలి.

(2) రబీలో తడిచిన ధాన్యాన్ని ప్రభుత్వమే గిట్టుబాటు ధరకు కొనుగోలు చేయాలి.

(3) అరటి పంటకు ఎకరాకు లక్ష రూపాయలు, మామిడి, బొప్పాయికి రు. 50 వేలు, కూరగాయలపంటలకు రు. 25 వేలు చొప్పున నష్టపరిహారం చెల్లించాలి. సహాయం కౌలు రైతులకు సంపూర్ణంగా అందేట్లుగా చూడాలి.

(4) చనిపోయిన కుటుంబాలకు రు. 25 లక్షల ఎక్స్‌గ్రేషియా, గాయపడిన కుటుంబాలకు రు. 5 లక్షలు పరిహారం, కూలిపోయిన షెడ్లు, గుడిసెలకు ప్రభుత్వం ద్వారా పక్కాగృహాలు నిర్మించి ఇవ్వాలి.

(5) తుఫాను, ఈదురు గాలులకు నివాసాలు కూలిపోయి నిరాశ్రయులైన పేదలను వెంటనే పునరావాస కేంద్రాలలో ఉంచి ఆహార, వైద్య సదుపాయాలు కల్పించాలి. చేపల వేటకు పోకుండా నష్టపోయిన మత్స్యకార్మికులకు కుటుంబానికి రు. 10 వేలు పరిహారం ఇవ్వాలి.

(వి.శ్రీనివాసరావు)
రాష్ట్ర కార్యదర్శి